# సాక్ష్యం

## ముస్లిం సమాజ మిషన్

## Dawah - The Mission of Muslim Ummah

*(Telugu)*




మూలం

మౌలానా వహిదుద్దీన్ ఖాన్

అనువాదం

M.D. గౌస్ మౌర్య

DAWAH

(Telugu)

# సాక్ష్యం

(దావహ్)

మూలం

మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం

ఎం.డి. గౌస్ మౌర్య

Telugu Translation by
**MD GOUSE MOURYA**
Contact:9533413339

No prior permission is required from the publisher for translation of this book and publication of its translation into any language

**First Edition: 2022**

**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india
**Contact : 9394003049, 9573522690**

# 1

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

షహాదత్ అనగా సాక్ష్యమివ్వడం ఒక మహోన్నత కార్యం. సాక్ష్యం ఇచ్చే వారి కోసం దేవుని వద్ద ఉన్నతమైన స్థానాలు ఉన్నాయి. వారికి స్వర్గంలో శ్రేష్టమైన ప్రదేశంలో స్థానం దొరుకుతుంది. షహాదత్ లేదా సాక్ష్యం ఇవ్వటం అంటే దావత్ (ఏకేశ్వరుని వైపు ఆహ్వానించటం) తప్ప మరేమీ కాదు. అంటే, అల్లాహ్ సందేశాన్ని, అల్లాహ్ దాసులకు శాంతి సామరస్యం (positive manners)తో చేరవేయడం. మానవ జీవిత సత్యాన్ని (reality of life) మనిషికి అర్థమయ్యే రీతిలో అతనికి అర్థమయ్యే భాషలో వివరించటం. దీనిపై ఆసక్తి ఉన్న వ్యక్తిని సఅష్టి నిర్మాణం వైపు దఅష్టి మరల్చులా చేయడం, నీరాసక్తితో ఉన్న వ్యక్తికి అల్లాహ్ యొక్క తర్కాన్ని వివరించటం. ఈ వివరణ కూడా ఎంతలా ఉండాలంటే, ప్రళయ దినం నాడు 'మమ్మల్ని సఅష్టించడం వెనక ఆ సఅష్టికర్త ఉద్దేశం ఏమిటో మాకు తెలియనే లేదు' అని అతను వాదించే అవకాశమే మిగలకుండా పూర్తి తర్కంతో అతనికి అర్థమయ్యేలా చెప్పడం. ఇదే షహాదత్ లేదా దావత్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ సాక్ష్యం ఇచ్చే కార్యక్రమాన్ని ఖురాన్ లోని 5:67 ప్రకారం తబ్లీగ్ (ప్రచారం) అని, 4:165 లో ఇంజారో తబ్షీర్ (హెచ్చరిక మరియు శుభవార్త) అని వివిధ రకాల పదాలతో ప్రస్తావించడం జరిగింది.

షహాదత్ అనే అరబీ పదానికి సాక్ష్యం ఇవ్వటం (to witness) అనేది శాబ్దిక అర్థం. ఇస్లామీయ పరిభాషలో షహాదత్ మరియు దావత్ అనే పదాలకు భావార్థం ఒకటే ఐనప్పటికీ షహాదత్ అనే పదంలో అతిశయోక్తి తో కూడిన భావం కనిపిస్తుంది. అంటే, ఈ సందేశ కార్యనిర్వాహణ ఏదైతే ఉందో, అది మనిషి పూర్తి అస్తిత్వంలో ప్రతిబింబించేలా కార్యనిర్వాహణ చేయటం అన్న మాట. షహాదత్ అనగా ఇదే.

షహాదత్ లేదా సాక్ష్యం లో మౌఖిక సాక్ష్యం, ఆచరణాత్మక సాక్ష్యం అనే రెండు రకాల సాక్ష్యాలు ఉన్నాయన్న భావన ఖురాన్ లో ఎక్కడా లేదు. మౌఖిక సాక్ష్యం అంటే కలంతో, గళం తో ఇచ్చే సాక్ష్యం తో షహాదత్ బాధ్యత పూర్తవదు, ఒక వ్యవస్థను స్థాపించి సమాజం ఎదుట ఆచరణాత్మకంగా తమ సాక్షాన్ని ప్రదర్శించాలి. అన్న ఈ "వ్యవస్థాగత సాక్ష్య భావన" ఖురాన్ లో ఎక్కడా ప్రస్తావించ బడలేదు సరికదా, ఏ ప్రవక్త కూడా అలా చేయలేదు. చిట్ట చివరి రుషీశ్వరుడైన ముహమ్మద్ (స) కూడా ఈ విధంగా వ్యవస్థాగత సాక్ష్య ప్రదర్శన చేయలేదు.

దైవప్రవక్త ముహమ్మద్ (స) 45:33 ప్రకారం సాక్షిగా నియమింపబడ్డారు. సత్యానికి సాక్ష్యం ఇచ్చే బాధ్యతను ఆయన ఏ లోటు లేకుండా సంపూర్ణంగా నెరవేర్చారు. కానీ, ఒక వ్యవస్థను నిర్మించి ఆచరణాత్మకంగా సాక్షాన్ని ప్రదర్శించే విధిని అటు మక్కా కాలం లోనూ, ఇటు మదీనా కాలంలోనూ ఆయన నిర్వర్తించలేదు. వాస్తవం ఏమిటంటే, ఈ సాక్ష్యం ఇచ్చే కార్యక్రమం ఏదైతే ఉందో అది మౌఖికంగా జరగాల్సిన కార్యం. కాబట్టి, సాక్షి లేదా సందేశ దాత 7:68 ప్రకారం సంపూర్ణ రీతిలో నమ్మదగ్గ వ్యక్తి మరియు శ్రేయోభిలాషియై ఉండటం తప్పనిసరి. అంటే, అటు శ్రోతలతో సంపూర్ణమైన శ్రేయోభిలాషి (well - wisher) లాంటి సంబంధాన్ని ఇటు దైవంతో పరిపూర్ణమైన నమ్మకస్తుడి (honest) వంటి సంబంధాన్ని కలిగి ఉండాలి.

# సాక్ష్య దృక్పథం

షహాదత్ అనే పదం ఖురాన్ లో విభిన్న శబ్దవ్యుత్పత్తి (Derivation) లతో 160 సార్లు పునరావఅతమైంది. ప్రతిచోటా అది సాక్ష్యం అనే అర్థంలోనే వాడబడింది. కురాన్ లో షహాదత్ అనే పదం విభిన్న సంబంధాలతో వాడటం జరిగింది. అయినప్పటికినీ, అది సాక్ష్యమివ్వటం అనే అర్థంలో తప్ప మరే ఇతర అర్థంలో వాడటం జరగలేదు.

ఖురాన్ ప్రకారం, ప్రజలకు అల్లాహ్ తరుపున సాక్షిగా ఉండే బాధ్యతని ప్రవక్తకు ఇవ్వడం జరిగింది. ఆయన, మానవ జీవన పరమార్థాన్ని, ప్రళయ దిన విశేషాలను శాంతి సామరస్యంతో, చింతనతో, జనాలకు అర్థం అయ్యేలా వివరించడం కోసం పరిశ్రమించాలి. ప్రతి ప్రవక్త యొక్క ఉమ్మడి లక్ష్యం ఇదే. మరియు ప్రతి ప్రవక్త సాక్ష్యం ఇచ్చే ఈ కార్యాన్ని సంపూర్ణ రీతిలో రాజకీయాలకతీతంగా నిర్వర్తించారు.

దైవ ఋషి ముహమ్మద్ (స) తో ప్రవక్తల పరంపర పరిపూర్ణమైంది. కానీ, ప్రవక్తల కార్యం అలాగే మిగిలి ఉంది. చిట్ట చివరి దైవ ప్రవక్త ముహమ్మద్ (స) తర్వాత అల్లాహ్ సందేశాన్ని మానవ తారాలకు నిరంతరాయంగా అందించే బాధ్యత దైవ ప్రవక్త కు ప్రతినిధిగా యావత్ ముస్లిములపై తప్పనిసరి అయ్యింది. ఈ సందేశం ప్రళయం వరకు చేరవేస్తూ ఉండాలి. ఈ కార్యాన్ని తరువాతి కాలంలో ఉమ్మతె ముహమ్మది (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుయాయులు) నెరవేరుస్తూ ఉండాలి. అంటే, ప్రవక్త తర్వాత కూడా ప్రవక్త సాక్ష్య కార్యం క్రమంగా సాగాలీ అనమాట. ఈ కార్య నిర్వహణ సరైన విధంగా జరగటానికి షరతు ఏమిటంటే, ఈ కార్యం 7:68 ప్రకారం నమ్మికగా, శ్రేయోభిలాష యొక్క సంకల్ప శుద్ధితో పూర్తి చేయాలి.

నమ్మికగా అంటే ఆక్చువల్ దైవ సందేశం లో ఏ విధమైన కలగాపులగం చేయకూడదు. ఇంకా శ్రేయోభిలాష అనగా ఏకపక్షంగా శ్రోతల మేలు కోరుతూ, శ్రోత నిరాకరించడానికి ఏ కరణమూ ఉండకుండా ఈ కార్యాన్ని నిర్వర్తించాలి.

# మధ్యస్థ సమాజం

ప్రవక్త మొహమ్మద్ అనుచర సమాజంపై ఉన్న ఈ బాధ్యతను ఖురాన్ లోని సూరె బకరా లో ఈ విధంగా ప్రస్తావించడం జరిగింది.

**"ఈ విధంగా మేము మిమ్మల్ని ఒక మధ్యస్థ సమాజం గా చేశాము. ఇకపై మీరు సమస్త మానవజాతికి సాక్షులుగా ఉంటారు. ప్రవక్త మీకు సాక్షిగా ఉంటాడు."**
**ఖురాన్ 2 : 143**

ఉమ్మతె వసత్ అనే అరబీ పదానికి మధ్యస్థ సమాజం (middle ummah)అని అర్థం. అంటే ప్రవక్త మొహమ్మద్ అనుచర సమాజం యొక్క స్థానం ఆటు చివరి దైవప్రవక్త కు ఆ తర్వాత రాబోయే తరాలకు మధ్యవర్తిగా ఉండటం. దైవ ధర్మాన్నే చివరి ప్రవక్త ద్వారా పొంది భవిష్యత్ తరాలకు ఏ విధమైన ప్రతిఫలం ఆశించకుండా ప్రళయం దాకా చేరవేస్తూ ఉండటమే ముస్లిం సమాజ కర్తవ్యం. చేర వేయటం అంటే ఏదో నోటిమాటగా ప్రకటించడం మాత్రమే కాదు, ఖురాన్ లోని సూరె నిసా లోని 63 వ ఆయతులో చెప్పబడినట్లు శ్రోతల మనో క్షేత్రాలలో నాటుకుపోయేలా సందేశాన్ని అందివ్వాలి.

ఖురాన్ బోధనల ప్రకారం ఈ ప్రపంచం ఆద్యాంతం ఒక సందేశ కార్యాలయం (దారు ద్దావా) వినా మరేమీ కాదు. దీని ప్రకారం ప్రవక్త మొహమ్మద్ ప్రవక్తఅత్వం మరియు ఇతర జనాలకు మధ్య ఉన్న సంబంధం కేవలం ఒకటే. అది ఏమిటంటే, ఖురాన్లోని 85:3 లో చెప్పబడినట్లు మొహమ్మద్ అనుచర సమాజం సాక్ష్యం ఇచ్చేవారు (షాహిద్) గా ఉండటం, మిగతా మానవులు సాక్ష్యం పొందేవారు (మష్హూద్) గా ఉండటం. ఈ సంబంధాన్నీ దాయి (సందేశ దాత), మదూ (సందేశ గ్రహీత) అన్న పదాలతో కూడా చెప్పవచ్చు.

ప్రవక్త ముహమ్మద్ అనుచర సమాజంపై ఉన్న ఈ సందేశ బాధ్యతను గురించి హదీసులలో ఈ విధంగా ప్రస్తావించడం జరిగింది.

**విశ్వాసులు ఈ నేలమీద అల్లాహ్ సాక్షులు - సహీహ్ బుఖారి 2642**

సాక్ష్యం అనే ఈ మహత్కార్యం దైవప్రవక్త ఏవిధంగానైతే చేసి చూపారు ఆ పద్ధతిలోనే మనం నిర్వర్తించాలి. ఇది దైవ కార్యం. ఇందులో ఏ విధమైన రాజకీయ, జాతీయ (communal) లేదా భౌతిక ఉద్దేశాలను చొప్పించకూడదు. ఈ పని లో ఏ ఇతర ఉద్దేశాలను చేర్చిన అది ఖురాన్ పరిభాషలో చెప్పాలంటే అది దేవుని సమక్షంలో తీవ్ర శిక్షకు గురి చేసే 'రుకున్ (మొగ్గటం)' అవుతుంది.

**చూడండి! ఎట్టి పరిస్థితిలోనూ దుర్మార్గుల పక్షాన మొగ్గకండి. మొగ్గారో మీక్కూడా నిప్పు (నరకాగ్ని) అంటుకుంటుంది. మరి అల్లాహ్ తప్ప మిమ్మల్ని ఆదుకునే వాడెవడూ ఉండడు. మీకు సహాయమూ అందదు.**
**- ఖురాన్ 11 : 113**

## ఖౌలే బలీగ్ (స్పష్టమైన వాక్కు)లో సందేశం ఇవ్వడం

షహాదత్ లేదా దావత్ అనే ఈ కార్యం శాశ్వతంగా ఉండే ప్రవక్త కార్యం (prophet mission). దీనిని ప్రతి కాలంలోనూ నిరంతరాయంగా నిర్వర్తిస్తూనే ఉండాలి. ఈ కార్యాచరణ ఇచ్చే సందేశం ఎల్లవేళలా ఒకటే. కానీ కాలంతో పాటు వచ్చే మార్పులకు అనుగుణంగా దీన్ని నిర్వర్తించే పద్ధతులలోనూ మార్పు వస్తూ ఉంటుంది. ఈ సందేశం కార్యం ప్రతి కాలంలోనూ ప్రతి మేధను ప్రభావితం చేస్తూ ఉన్నప్పుడే ఫలవంతం అవుతుంది. కాలంతో పాటు వచ్చే ఈ మార్పులను పరిగణలోకి తీసుకోకుండా ప్రజలతో దేవుని గురించి దైవ ధర్మం గురించి తార్కికంగా వాదించే షరతు పూర్తవదు.

## తార్కిక యుగం (age of reason)లో సందేశ కార్యం

ప్రవక్తల యజ్ఞం అయిన సందేశ కార్యం అంచెలంచెలుగా నేడు క్రీ.శ.21వ శతాబ్ది లో కి చేరుకుంది. ఈ వర్తమాన కాలం తార్కిక యుగం (age of Reason) గా పిలువబడుతుంది. ఆధునిక మేధస్సు (ఎశీఎవతీఅ ఎఱఅఎ)లకు అర్థమవడం కోసం హేతుబద్ధ రుచులతో నిరూపిస్తూ దైవ సందేశాన్ని అందివ్వడం నేడు అనివార్యమైంది. తార్కిక వాదనలు లేకుండా నేటి యుగంలో సందేశ కార్యకలాపాలు జరపడం అసాధ్యం.

## మహోన్నత సాక్ష్యం

రాబోయే కాలంలో షహాదత్ లేదా దావత్ గా పిలువబడే ఈ సందేశం కార్యం ప్రపంచ వ్యాప్తం (global level)గా మరింత ఉధఅతంగా సాగనుంది. ఈ సందేశ సంఘటన గురించే హదీసుల్లో "మహోన్నత సాక్ష్యం (షహాదతే ఆజమ్)"గా చెప్పటం జరిగింది. ఒక కాలం రానుంది, ఆ కాలంలో హేతుబద్ధ వాదన (reasoning)లతో సందేశ కార్యాన్ని నిర్వర్తించడం తప్పనిసరి అవనుందని దైవప్రవక్త మహ్మాద్ ప్రభోదించారు. ఆ కాలంలో అనుచర సమాజంలో ఎవరైతే సమకాలీన సాక్ష్యాధారాలతో సందేశ కార్యాన్ని నిర్వర్తిస్తారో వారు అల్లాహ్ వద్ద మహోన్నత స్థానాలకు అర్హులు అవుతారు. ఆ కాలంలో ఎవరైతే ఈ సందేశం కార్యాన్ని ఏ విధంగా నిర్వర్తిస్తే సముచితం అవుతుందో ఆ విధంగా పరిపూర్తి చేసే వారి గురించి హదీసులలో ఈ విధంగా ఉంది.

**దేవుని దృష్టలో ఈ షహాదత్ జనాల పట్ల మహోన్నత సాక్ష్యం.**
**సహీహ్ ముస్లిం 2938**

# సాక్ష్య(షహాదత్)దృక్పథంలో మార్పు

ఇస్లాం ప్రారంభ కాలంలో షహాద అనే పదానికి భావన పైన తెలిపిన విధంగానే ఉండింది. ఆ కాలంలో ఈ పదం సాక్ష్యమివ్వటం అనే అర్థంలోనే వాడబడింది. ఇంకా అల్లాహ్ మార్గంలో ప్రాణాలు అర్పించడం గురించి సుప్రసిద్ధ ''ఖతల్'' అనే పదమే వాడుకలో ఉండినది. ఆ పదం ఖురాన్‌లో ఈ క్రింది విధంగా వాడబడింది.

**"అల్లాహ్ మార్గంలో చంపబడినవారిని మృతులు అని అనకండి. వారు బ్రతికే ఉన్నారు". ఖురాన్ -2 : 154**

ఈ ఆయతు ప్రకారం అల్లా మార్గంలో చంపబడిన వారిని అరబిక్ పరిభాషలో ''మక్తూల్ ఫీ సబీలిల్లాహ్'' అనడం జరుగుతుంది. నిస్సందేహంగా అలాంటి వ్యక్తికి దేవుని వద్ద లభించే ప్రతిఫలం మహోన్నతమైనది. అయినప్పటికీ మానవ పరిభాషలో అతన్ని దైవ మార్గంలో చంపబడ్డ వ్యక్తి (మక్తూల్) గానే ప్రస్తావించడం జరుగుతుంది.

హిజ్రీ శకం 3లో ఉహద్ యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో 70 మంది ప్రవక్త సహచరులు చంపబడ్డారు. హదీసులలో ఈ సంఘటన ఈ విధంగా ఉటంకించబడింది.

**హజరత్ అనస్(రజి) కథనం ప్రకారం ఆ యుద్ధంలో 70 మంది (ఖతల్) చంపబడ్డారు. -సహీహ్ బుఖారి 4078**

ప్రవక్త వారి తదనంతరం ప్రవక్త సహచరుల (సహబాల), మరియు సహచరుల అనుచరుల (తాబాయీన్ల) కాలం ప్రామాణిక కాలం గా పరిగణించబడుతుంది. ఆ కాలంలోనూ ఈ విధానమే సర్వసామాన్యంగా ఉంది. ఆ తరువాతి కాలంలోనూ ఏ విధంగా అయితే మిగతా బోధనలలో మార్పు వచ్చిందో, అదేవిధంగా షహాదత్ అనే పారిభాషికంలోనూ మార్పు వచ్చింది. చివరికి ప్రవక్త అనుచర సమాజం నుండి షహాదత్ అనే పదానికి సందేశం ఇవ్వడం అనే అర్థం తొలగించబడింది. దానికి బదులుగా

షహాదత్ మరియు షహీద్ అనే పదాలకు ప్రాణాలర్పించడం (martyrdom) అనే అర్థం వాడుకలోకి వచ్చింది.

అప్పటి నుండి మఱతి చెందిన వ్యక్తి పేరుతో పాటు షహీద్ అనే పదం వాడటం జరుగుతుంది. ఉదాహరణకు- హసనుల్ బన్నా షహీద్, సయ్యద్ కుతుబ్ షహీద్, సయ్యద్ అహ్మద్ షహీద్, షా ఇస్మాయిల్ షహీద్. వగైరా.. ప్రవర్తన సహచరుల్లో చాలామంది ప్రాణ త్యాగాలు చేశారు. కానీ వారి పేర్ల వెంట ఎప్పుడూ కూడా షహీద్ అనే పదం చేర్చటం జరగలేదు. ఉదాహరణకు ఉమర్ ఇబ్న్ ఖత్తాబ్ షహీద్, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ షహీద్, అలీ ఇబ్న్ అబీ తాలిబ్ షహీద్, సాద్ బిన్ మాజ్ షహీద్. వగైరా... సహాబాల పేర్లు అనునిత్యం వారి తండ్రి పేర్లతో పాటే పలకటం, రాయటం జరిగిందే కానీ నేడు సర్వసాధారణమైన టువంటి షహీద్ అనే పద బంధం తో కాదు. ప్రఖ్యాత హదీసు వేత్త అయిన ఇమామ్ హరి ఇదే అంశానికి సంబంధించిన కొన్ని హదీసుల ను ఉటంకిస్తూ సహీహ్ బుఖారి లోని కితాబ్ ఉల్ జిహాద్ వ సయ్యీర్ అనే ప్రకరణంలో "లా యకూలు ఫలానున్ షహీద్" (ఫలానా వ్యక్తి షహీద్ అని అనకూడదు)అన్న శీర్షికతో ఒక అధ్యాయాన్నే రాశారు.

ఇదేదో ఆషామాషీ విషయం కాదు. ఇది ఇస్లాం లోని ఒక మూల సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ఉంది. అదేమిటంటే, జనాలను వాళ్ల తండ్రుల పేరుతోనే పిలవండి (33:5) అన్న ఖురాన్ ఆదేశం. ఇది అల్లాహ్ వద్ద ఎంతో న్యాయ వంతమైనది. పేరుతోపాటు షహీద్ అనే కానీ మరేదైనా పదం కానీ వాడటం చేత ఆ వ్యక్తుల పట్ల హఅదయాలలో అసహజ ఆలోచనలు తాండవిస్తాయి. ఈ విధానం ముమ్మాటికీ ఇస్లాం నేర్పిన మర్యాద అయితే కాదు.

షహాదత్ మరియు షహీద్ అనే విషయంలో ఈ ఇస్లామేతర విధానం నేడు చరమ స్థాయికి చేరుకుంది. ప్రస్తుత కాలంలో ముస్లింల మధ్య నేడు ఏదైతే హింసాత్మక విధానం నెలకొందో దాని మూల కారణం ఇదే. ఎవరైతే ఈ హింసాత్మక కార్యాల్లో

నాశనమయ్యారో వారికి అమరుడు (షహీద్), అని అమరులు అని బిరుదు ఇవ్వడం జరుగుతుంది. వారు మరణించిన వెంటనే స్వర్గంలో ప్రవేశించే వారిగా భావించడం జరుగుతుంది.

ఈ సమస్య వలసరాజ్యాల కాలం (colonialism)లో పురుడుపోసుకొని ప్రాచుర్యం పొందింది. ఆ కాలంలో పశ్చిమ రాజ్యాలు ముస్లిం ప్రాంతాలపై ఆధిపత్యం వహించాయి. దాని తరువాత కాలపు ముస్లిం వక్తలు, రచయితల తప్పుడు మార్గదర్శకాల ఫలితంగా ముస్లిం సమాజంలో పాశ్చాత్యుల పట్ల తీవ్రమైన వ్యతిరేకత జనించింది. ఈ వ్యతిరేకత ముందుగా ద్వేషం రూపంలో వ్యక్తమైంది. తదనంతరం అది క్రమక్రమంగా హింసాత్మక రూపం దాల్చింది.

ఈ హింసాత్మక చర్యలను పవిత్రం చేయడానికి ఎవరైతే ఈ తిరుగుబాటులో మరణిస్తారో వారు షహీదులు అనగా అమరులు అవుతారు అని చెప్పటం జరిగింది. వారు ఎటువంటి లెక్కా పత్రం లేకుండా నేరుగా స్వర్గానికి చేరుకుంటారు అని కూడా చెప్పటం జరిగింది. ఇది నిస్సందేహంగా స్వయంకఅతాపరాధం. దీనికి ఖురాన్ మరియు హదీస్ లతో ఎటువంటి సంబంధం లేదు. పరాయి జాతుల పట్ల పెట్రేగిన ఈ వ్యతిరేకత చివరికి నేడు ఆత్మాహుతి బాంబు దాడులు (ంబఱఎఱఎవ ఎశీఎఎఱఅస్త్ర) రూపంలో కనిపిస్తుంది. ఈ ఆత్మహుతి దాడులను పవిత్రం చేయడానికి కొందరు పండితులు దీనికి తల్బె షహాదత్ (అమరత్వ కాంక్ష)అని నామకరణం చేశారు.

ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందంటే, షహాదత్ అనే పేరుతో నేడు అనేకులు తమ ప్రాణాలను త్యజిస్తున్నారు. కానీ అసలు సిసలు షహాదత్ అయినటువంటి దేవుని వైపు పిలవడం అనే జిజ్ఞాస ఎవరిలోనూ లేదు. అటు ముస్లిం పండితులలోనూ లేదు, ఇటు ముస్లిం సమాజంలోనూ లేదు. షహాదత్ కు వీరు ఇచ్చుకున్న కాల్పనిక భావన ప్రకారం వీరు ఎవరి మీద అయితే దాడులు చేస్తున్నారో, వారు సందేశ గ్రహీతలు. సందేశ గ్రహీతలను నాశనం చేయటం ఇస్లాంలో నిషిద్ధం.

## యూధ సాంప్రదాయ అనుసరణ

ప్రవక్త ముహమ్మద్ అనుచర సమాజం భవిష్యత్ కాలంలో యూధ అనుసరణ సంపూర్ణంగా కావిస్తుందని హదీసులలో పేర్కొనటం జరిగింది.

**అబూ సయీద్ ఖుద్రి కథనం ప్రకారం దైవ ప్రవక్త ముహమ్మద్ ఈ విధంగా సెలవిచ్చారు. "మీరు మీకంటే ముందు వచ్చిన సమాజాల అనుకరణ ఇంచు ఇంచున చేస్తారు. వారు ఏ సొరంగంలో ప్రవేశిస్తే,మీరు అదే సొరంగంలో దూరుతారు". మేము ఇలా అడిగాము, ముందు సమాజాలు అంటే యుధులు మరియు క్రైస్తవులేన? దానికి జవాబుగా ప్రవక్త "వారు కాకపోతే మరెవరు?" అని సెలవిచ్చారు. - సహీహ్ ఖుఖారి 7320**

ఇదేదో నామమాత్రపు అనుసరణ కాదు. వాస్తవానికి ఇది ఒక స్వాభావిక చట్టం. ఈ విషయం ఖురాన్లో "సుదీర్ఘ కాల వ్యవధి (తులే ఆమద్)" గడిచాక ఏర్పడిన "హఅదయ కాఠిన్యం (హతావత్)" అనే పదాలతో వ్యక్తపరచడం జరిగింది.

**మరి ఆ గ్రంథవహులపై ఒక సుదీర్ఘకాలం గడచి పోయేసరికి వారి హృదయాలు కఠినమై పోయాయి. వారిలో చాలామంది అవిధేయులు. - ఖురాన్ 57 : 16**

అంటే ఒక సుదీర్ఘ కాలం గడిచిన కారణంగా భవిష్యత్తరాలు పతనం అవుతాయి. ఆ క్షీణత వలన వివిధ రకాల చెడులు జనిస్తాయి.

యూద అనుసరణకు సంబంధించిన అతి తీవ్రమైన నేరం షహాదత్ విషయంలో జరిగింది. యూధులను అల్లా తన ధర్మానికి సాక్షులుగా చేసి పంపాడు. దీని ప్రస్తావన బైబిల్ లో ఈ విధంగా ఉంది.

**మీరు తెలిసికొని నన్ను నమ్మి నేనే ఆయనని గ్రహించునట్లు మీరును నేను ఏర్పరచుకొనిన నా సేవకుడును నాకు సాక్షులు నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు నా తరువాత ఏ దేవుడు నుండడు. - యెషయా 43:10**

యూధుల క్షీణ సమయం వచ్చినప్పుడు వారు దైవ ధర్మానికి సాక్ష్యం ఇచ్చే ఈ కార్యక్రమాన్ని పూర్తిగా విసర్జించి ఉన్నారు. క్షీణించే స్వభావము వలన వారిలో జాతి దురహంకారం (communal feeling) జన్మించింది. ఇది ఎటువంటి మనస్తత్వం అంటే, దానినే యూధ చరిత్రలో యూధ ఆధిక్య భావన (Jewish sipremacism) అనటం జరిగింది.

ఈ కారణంగా వారి ఆసక్తి అంతా వారి జాతి (community) వరకే పరిమితం అయింది. వారు మిగతా జాతులకు శ్రేయోభిలాషులు గా మన లేకపోయారు. అంతే కాదు, మిగతా జాతుల వారిని వారు తమ శత్రువులుగా భావించడం మొదలు పెట్టారు. ఎందుకంటే, ఆ జాతులు యూదులు కల్పించుకున్న యూద ఆధిపత్య భావజాలాన్ని అంగీకరించలేదు కాబట్టి. జాత్యహంకారం మూలంగానే వారు దైవ ధర్మానికి సాక్షిగా ఉండాల్సిన మహోన్నత కార్యాన్ని వదులుకున్నారు. బదులుగా ఇతర జాత్యహంకార వ్యవహారాల్లో నిమగ్నులయ్యారు. దానితోపాటు తమని తాము సమర్థించుకోవడం (self - rightiousness) కోసం వారు తమ ప్రవక్త అయినటువంటి మూసా మార్గంలోనే నడుస్తున్నామని బుకాయించేవారు.

యూదుల ఈ ఆగడాన్ని ఖురాన్లో ఈవిధంగా ఒక్కానించటం జరిగింది

**(జ్ఞాపకం చెయ్యి,) అల్లాహ్ గ్రంథవహుల నుంచి, "మీరు గ్రంథజ్ఞానాన్ని ప్రజలకు తప్పకుండా వివరించాలి. దానిని దాచకూడదు" అని వాగ్దానం తీసుకున్నాడు. అయినప్పటికీ వారు ఈ వాగ్దానాన్ని తమ వీపు వెనుక పడవేయటమేగాక అతి తక్కువ మూల్యానికి దాన్ని అమ్మివేశారు. వారు**

**చేసిన ఈ వర్తకం బహు చెడ్డది. తాము  చేసిన పనులపై సంబరపడేవారు, తాము చేయని పనికి  కూడా తమకు జేజేలు లభించాలని తహతహలాడేవారు శిక్ష నుంచి బయటపడ్తారని నువ్వు అనుకోకు. వారి  కొరకైతే వ్యధా భరితమైన శిక్ష ఉంది. -ఖురాన్ 3:187,188**

ఆధునిక ముస్లింలను అధ్యయనం చేసిన తర్వాత తేలిందేమిటంటే వారు ఈ విషయంలో సంపూర్ణంగా యూధ అనుసరణకు పాల్పడుతున్నారు. దైవం వైపు ఆహ్వానించే సత్ క్రియ ను పూర్తిగా వదిలేశారు. దానికి బదులుగా వారు కూడా తమ జాతి పనుల (communal activcities)లో  నిమగ్నమయ్యారు. వారి ఈ పనులనే వారు సందేశ కార్యాచరణని  చెప్పుకుంటున్నారు. వారు షహాదత్ అనే పదానికి అసలు భవాన్ని వదిలేసి ప్రాణ త్యాగం (martyrdom) అనే భావం ఇచ్చారు. మత రాజకీయాల్లో (communal politics) నిమగ్నమయ్యారు. తమ కాల్పనిక వీధులలో ఎవరైనా చంప పడితే వారికి షహీద్ అనే బిరుదు ఇచ్చి, తాము నిజంగానే షహాదత్ మరియు దావత్ ల లక్ష్యం నెరవేర్చినట్లు భావిస్తున్నారు.

మానవుడు ఏ పనైనా మానసిక ప్రేరణలకు అనుగుణంగా చేస్తాడు. దేవుని వైపు పిలిచే ఈ మహోన్నత కార్యం చేసేటప్పుడు పరుల పట్ల ఎంతో శ్రేయోభిలాషతో నిండిన హఅదయంతో ఉండాలి. కానీ క్షణ దశలో  ముస్లిం లో వచ్చిన ముస్లిం ఆధిక్య అహంభావానికి (muslim supremacy) ప్రతీకగా వారు, ఇతరులను తమ కంటే హీనంగా, వారిని శత్రువులుగా చూడటం ప్రారంభించారు. వారి ఈ మానసిక స్థితికి కారణంగా వారిలో ఇతరులపట్ల శ్రేయోభిలాష భావన అంకురించి పోయింది. నేటి కాలపు ముస్లింలు అధిక శాతం ఈ జాతి దురహంకార భావనలో ఉన్నారు.

వారు సందేశ కార్యకలాపాల నుండి దూరం చేయడంలో ఇది ప్రధాన పాత్ర వహించింది. నేటి ముస్లింలు తమ కార్యకలాపాలకు "నిజామె ముస్తఫా (ప్రవక్త

వ్యవస్థ)'' అనే పేరిచ్చారు. నిజానికి, 'నిజామె ముస్తఫా' కు వారు చేస్తున్న దానికి ఎలాంటి సంబంధం లేదు.

ప్రస్తుతం ముస్లింల దుస్థితి, 3:188 ప్రకారం క్షీణతకు బలైపోయిన యూదుల గురించి ఖురాన్ వివరించిన విధంగానే ఉంది. అంటే, యూధులు తాము చేయని పనికి కూడా జేజేలు లభించాలని తహత్యహలాడేవారు. ఖురాన్ లోని ఈ వాక్యాలు ప్రస్తుత పరిస్థితులలో ముస్లింలకు పూర్తిగా వర్తిస్తున్నాయి. ఈ ఆధునిక ముస్లింలు తమ మత కార్యకలాపాలకు దావత్, షహాదత్ అనే పేరివ్వ చూస్తున్నారు. కానీ అల్లాహ్ చట్టం ప్రకారం ఇది ఎప్పటికీ సాధ్యం కాదు. ఈ విధమైన వైఖరి దేవుని శిక్షించ దగినదే కాని, ముమ్మాటికీ దేవుని నుండి బహుమతి పొందే విషయం కాదు.

## ఆత్మాహుతి దాడీ

ప్రస్తుత కాలంలో ముస్లింల లో క్షీణించిన మనస్తత్వాలకు అనుగుణంగా మరో విషయం ఉనికిలోకి వచ్చింది. అది సరాసరి 'తహ్లీలె హరామ్' (ఏదైనా నిషేధాన్ని దాని పేరు మార్చి ధర్మ సమ్మతంగా ప్రకటించటం. సునన్ దారిమి: 2145) కోవకు చెందినది. అదే ఆత్మాహుతి దాడి.

ఈ పద్ధతి నిస్సందేహంగా షరియత్ ఆదేశానుసారం నిషేధించబడినది. కొందరు పండితులు ఈ స్వయం కల్పిత ఆత్మాహుతి దాడి ని అమరత్వం పొందే కాంక్షగా అభివర్ణించారు. కానీ ఈ వాదన కేవలం పాపకార్యమె కాదు, దేవునిపై ఆధిక్యత కూడా. కానీ, ఈ విధమైన ఏ స్వయం కల్పిత ఫత్వా కూడా స్పష్టంగా నిషేధించబడిన ఆత్మాహుతి దాడి ని ధర్మ సమ్మతం చేయజాలదు.

ఒక హదీసు ఈ విషయంలో స్పష్టమైన తీర్పు ఇస్తుంది. ఈ హదీసు అనేక గ్రంథాలలో పునరావఅతమైంది. బుఖారీ: 3062, ముస్లిం: 112, ముస్నద్ అహ్మద్:

8090 తో పాటు అనేక హదీథ్ గ్రంథాలు లో వచ్చింది. ఈ రివాయతులన్నీ విభిన్న గ్రంథాల లో ఉన్నప్పటికీ దాదాపుగా ఒకే రకమైన పదాలతో ఈ హదీసు వచ్చింది.

రివాయత్ ప్రకారం ఒక సహాబీ ఇలా అంటున్నారు. దైవ ప్రవక్త తో పాటు ఒక యుద్ధంలో నేను కూడా ఉన్నాను. మాతో పాటు ఒక విశ్వసించని వ్యక్తి కూడా ఉన్నాడు. అతని పేరు ఖజ్మాన్. రణభూమిలో అతను వీరోచితంగా పోరాడుతున్నారు. జనాలు అతని వీరత్వాన్ని పొగుడుతున్నారు. కాని ప్రవక్త వారు అతని గురించి నరక వాసి అన్నారు. జనాలకు ఏమో ఈ మాట నమ్మశక్యంగా అనిపించలేదు. వెళ్లి అతని గురించి ఎంక్వైరీ చేయమని ప్రవక్త వారు చెప్పారు. ఎంక్వైరీ లో తేలిందేమిటంటే, అతను యుద్ధంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. గాయల బాధ భరించలేక తన కరవాలంతో తననే చంపుకున్నాడు. ఇదంతా విన్న ప్రవక్త అల్లాహు అక్బర్ అన్నారు. తర్వాత ఇలా ప్రకటించారు, నేను దైవప్రవక్త నని సాక్ష్యం ఇస్తున్నాను.

ఇస్లాం ప్రకారం ఆత్మహత్య ఎటువంటి స్థితిలో నైనా నిషిద్ధం అన్నది వాస్తవం. అది ఎంతవరకంటే, ఒక వ్యక్తి ప్రభుత్వ సమక్షంలో ఉండి, యుద్ధంలో పాల్గని తన శూరత్వాన్ని ప్రదర్శించి చివరికి తనని తాను తన ఆయుధంతో హతమార్చి కున్నప్పటికిని ఆత్మహత్య నేరం కిందట అతని మరణం నిషిద్ధ మరణం గా తీర్మానం జరిగింది. దీన్ని మరి ఏ కారణం చేతనైనా ధర్మసమ్మతమని చెప్పలేము.

ఒకవేళ ముస్లింల పై దాడి జరిగినప్పుడు అతను ప్రతి దాడిలో లేదా ఆత్మరక్షణలో చనిపోతే అది ధర్మ సమ్మతం. కానీ ఉద్దేశపూర్వకంగా తన శరీరంపై బాంబులను కట్టుకొని తన శత్రువులు గా భావించిన వారి మధ్యలో వెళ్లి తేల్చుకోవటం. తద్వారా ఆ దాడిలో ఆ వ్యక్తి కూడా చనిపోవడం తో పాటు ఇతరులు కూడా చనిపోవడం. ఈ విధానమంతా ఆత్మహత్య అని స్పష్టంగా అర్థం అవుతుంది. అది నిస్సందేహంగా ఇస్లాంలో నిషిద్ధం. దాడికి ప్రతిగా ఆత్మరక్షణ దాడి (self defence) చేయడం ధర్మ సమ్మతం. ఒకవేళ ప్రతి దాడి చేసే శక్తి లేనప్పుడు సహనం వహించాలి. అంతేకాని

ఆత్మాహుతి దాడికి పాల్పడ కూడదు. కానీ నేటి ముస్లింలు ఈ విషయంలో ఎంత మంచితనంతో ఉన్నారంటే వారిలో ఏ ఒక్కరు కూడా దీనిపై పునరాలోచన చేయటానికి సిద్ధంగా లేరు.

## నిష్ప్రయోజక యుద్ధం

ప్రవక్త వారి హదీసు ఈ విధంగా ఉంది. హజ్రత్ అబూ హురైరా కథనం ప్రకారం ఏ అస్తిత్వం ఆధీనంలో నా ప్రాణం ఉందో ఆ అస్తిత్వం సాక్షిగా హంతకుడు ఏ కారణం చేత తాను హత్య చేస్తున్నాడో కూడా ఎరుగడు, అదేవిధంగా హతుడు కూడా తాను ఎందుకు హత్య చేయబడ్డాడో కూడా ఎరుగడు. అలాంటి కాలం రానంతవరకు ప్రళయం సంభవించదని ప్రవక్త వారు తెలియజేశారు. ఇలా ఎందుకు జరగనుంది అని ప్రశ్నిస్తే ప్రవక్త వారు, అల్ హర్జ్ (విపత్కర కాలం)లో జరగనుంది అని బదులిచ్చారు. ఆ అర్థ రహిత ఫ్యాక్షనిజం కాలంలో హతుడు మరియు హంతకుడు ఇద్దరు అగ్నిలో కాలుతారని చెప్పారు.

హర్జ్ అనే పదానికి భాష్యకారులు హత్యలు, యుద్ధాలు చరమ స్థాయికి చేరుకున్న కాలమని భాష్యం చెప్పారు. (ఉమ్దతుల్ కారి, 7వ భాగం, 58వ పేజీ). ఇలా పిచ్చి పట్టినట్లు ఒకరినొకరు వధించుకోవటం ఒక సమూహంలో ఎప్పుడూ సంభవిస్తుంది? విపరీతమైన జాతీయ వాదంలో, ఇతర జాతుల పట్ల గుడ్డిగా శత్రుత్వం పెంచుకున్నప్పుడు ఇలా జరుగుతుంది. నేటి ముస్లింల పరిస్థితి ఇది. ముస్లింలు తమ జాతిని సమర్థించుకోవడం లో ఇంతగా దిగజారిన అంటే ఇతరులను తమ శాశ్వత శత్రువులు భావించ సాగారు. ఇతర జాతులు తమకు వ్యతిరేకంగా నిరంతరం కుట్రలు పన్నడం లో నిమగ్నమయ్యాయి అని వారు భావించ సాగారు. ఈ స్వయం కల్పిత భావనల కారణంగా వారిలో ఇతర జాతుల పట్ల వ్యతిరేకంగా వారి హృదయాల్లో ద్వేషం, హింసా కాండ (violence) తారాస్థాయికి చేరి ఉన్మాదం లా పరిణమించింది. ప్రస్తుత కాలంలోని ముస్లింలలో కానొచ్చే హింసాకాంక్ష దీనికి

ప్రతిరూపము. వారు కేవలం ఇతర జాతుల పట్ల మాత్రమే ద్వేషంతో తలమునకలు అవ్వలేదు. ముస్లింల లోనే తమ శత్రువు వర్గానికి మిత్ర వర్గంగా భావించబడుతున్న వారిపై కూడా వారు అతిగా ద్వేషాన్ని పెంచుకున్నారు.

ప్రస్తుతం అనేక ముస్లిం ఉగ్రవాద సంస్థలు ఉనికిలో ఉన్నాయి. వారు వివిధ ప్రదేశాలలో హింస దౌర్జన్యాలకు హత్యలకు పాల్పడుతున్నారు. స్కూల్ పిల్లల ను మస్జిద్లలోని నమాజీ లను చివరకు స్మశానంలో సానుభూతిగా వెళ్లిన వారిని కూడా వదలట్లేదు. వందలాది మందిని హత్య చేస్తున్నారు. హింస దౌర్జన్యాల, హత్యల ఈ అన్ జస్టిఫైడ్ (unjustified) హంగామా ఎంతగా ఉందంటే ఉగ్రవాదులు కేవలం చంపటం మరియు చావడమే తమ విధిగా భావించ నారంభించారు, వారి వద్ద తమని తాము ఏ జస్టిఫై చేసుకోవడం కోసం ఏ సమర్థనీయ  కారణం లేనప్పటికీ.

## ఈ సమస్యకు పరిష్కారం

ప్రస్తుతం ముస్లిం సమాజంలో నెలకొన్న ఈ విపత్కర పరిస్థితికి ఏకైక పరిష్కారం వారికి సరైన ఆలోచనా సరళిని ఇవ్వటమే. వీరు ఇస్లాం గురించి తప్పుడు ఆలోచన విధానాన్ని కలిగి ఉన్నారు. ఖురాన్ మరియు హదీస్ వెలుగులో వారికి సరైన ఆలోచనా సరళిని అందజేస్తేనే వారిని సంస్కరించడం సాధ్యపడుతుంది. ఇది తప్ప సంస్కరణకు మరో గత్యంతరం లేదు.

ఉదాహరణకు ఖురాన్లో ప్రస్తావించబడిన మనుషుల స్వాభావిక సత్యం గురించి తెలియజేయడం.

**మంచీ - చెడు (ఎట్టి పరిస్థితిలోనూ) సమానం కాలేవు. (ఓ ప్రవక్తా!) చెడును మంచి ద్వారా తొలగించు. ఆ తరువాత (నువ్వే చూద్దువుగాని), నీకూ- తనకూ మధ్య బద్ధవిరోధం ఉన్న అతను సైతం నీకు ప్రాణస్నేహితుడైపోతాడు. అయితే ఈ భాగ్యం సహనశీలురకు మాత్రమే**

**ప్రాప్తిస్తుంది. దీన్ని గొప్ప అదృష్టవంతులు మాత్రమే పొందగలుగుతారు. ఒకవేళ (ఏ సమయంలోనయినా) షైతాను తరపున నీకు ఏదయినా దుష్ప్రేరణ కలిగితే అల్లాహ్ శరణు వేడుకో. నిస్సందేహంగా ఆయన అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. -ఖురాన్ 41: 34-36**

ఖురాన్ లోని ఈ వాక్యాల ప్రకారం ప్రజల్లో ఉన్న వ్యత్యాసం 'శత్రువులు % % మిత్రులు' అన్నది కాదు. అసలు వాస్తవం ఏమిటంటే, కొందరు మనకు వాస్తవ మిత్రులు ు మరికొందరు సంభావ్య మిత్రులు అన్నది. ఇది ప్రకఅతి నియమం.

దీని ప్రకారం విశ్వాసులు ఎవ్వరిని కూడా తమ శత్రువులుగా భావించరాదు. ఎటువంటి భేద భావం లేకుండా ప్రతి ఒక్కరి తో స్నేహం గరిపే ప్రయత్నం చేయాలి. మన సందేశ కార్యకలాపాలకు జీవం ఇదే. దీని పేరే దైవం వైపు ఆహ్వానించటం అంటే.

అదేవిధంగా వీరికి ఖురాన్ లోని ఈ వాక్యాలను గుర్తు చేయాలి. ఇందులో హత్య కీడును ఈ పదాలలో వ్యక్తం చేయడం జరిగింది.

**ఈ కారణంగానే మేము ఇస్రాయీలు సంతతిపై ఈ ఫర్మానా విధించాము: "ఎవరయినా ఒకరి హత్యకు ప్రతీ కారంగా కాకుండా, భూమిలో కల్లోలాన్ని రేకెత్తించినందుకు కాకుండా అకారణంగా ఎవరినయినా చంపినట్లయితే అతడుసమస్త మానవులను చంపినవాడవుతాడు. అలాగే ఎవరయినా ఒకరి ప్రాణాన్ని రక్షిస్తే అతడు సమస్త మానవుల ప్రాణాలను రక్షించిన వాడవుతాడు." వారి వద్దకు మా ప్రవక్తలెందరో స్పష్టమయిన నిదర్శనాలను తీసుకువచ్చారు. కాని ఆ తరువాత కూడా వారిలో చాలా మంది అవనిలో దుర్మార్గం, దౌర్జన్యాలకు పాల్పడేవారు ఉన్నారు.**

**-ఖురాన్ - 5 : 32**

ఖురాన్ ప్రకారం ఒక ముస్లిం మరో ముస్లింని హతమార్చడం శాశ్వతంగా నరకానికి తీసుకువెళ్లే పాపం అన్న విషయం కూడా వీరికి తెలియజేయాలి. ఖురాన్ లోని ఈ వాక్యాలను గమనించండి.

**ఇక ఉద్దేశ్యపూర్వకంగా ఒక విశ్వాసిని చంపేవానికి ప్రతిఫలం నరకమే. అందులో వాడు కలకాలం పడి ఉంటాడు. వాడిపై దైవాగ్రహం, ఆయన శాపం పడుతుంది. ఇంకా ఆయన అతని కోసం పెద్ద శిక్షను సిద్ధం చేసి ఉంచాడు -ఖురాన్ 4 : 93**

## ప్రవక్త చివరి వాంగ్మూలం

ప్రవక్త వారు తమ చివరి కాలంలో పద్ధతులు వివిధ వీడ్కోలు సందర్భంగా చేసిన హెచ్చరిక గురించి ప్రపంచ ముస్లింలకు గుర్తు చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది.

**హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త మహమ్మద్ హజ్ రోజున ఈ విధంగా ప్రసంగించారు. ప్రజలారా! ఈ రోజు ఏ దినం? ఈరోజు పవిత్రరోజు అని ప్రజలు బదులిచ్చారు. తర్వాత ప్రవక్త వారు ఇది ఏ నగరం? అని ప్రశ్నించారు. దానికి వారు పవిత్ర నగరం అని బదులిచ్చారు. ఇది ఏ మాసం అని ప్రవక్త వారు తిరిగి ప్రశ్నించారు. ఇది పవిత్ర మాసం అని జనాలు జవాబిచ్చారు. ఆ తర్వాత ప్రవక్త వారు ఇలా ప్రసంగించారు. అయితే వినండి. ఏవిధంగానైతే ఈరోజు, ఈ నెల, ఈ నగరం పవిత్రం చేయబడ్డాయో, ఆ విధంగానే మీ ప్రాణాలు, మీ సంపద, మీ గౌరవమర్యాదలు మీ మీద పరస్పరం హననం చేసుకోవడం నిషేధించబడింది. ప్రవక్త వారు ఈ మాటలనే మాటిమాటికీ వల్లించారు. తర్వాత ఆయన తల పైకెత్తి ఓ అల్లాహ్ నేను (నీ సందేశాన్ని) చేరవేశానా? ఓ అల్లాహ్ నేను చేరవేశానా? అన్నారు. హజరత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రజి) ఇలా అన్నారు.**

**ఎవరి ఆధీనంలో నా ప్రాణం ఉందో నిశ్చయంగా ఇది మీ అనుచర సమాజం కోసం మీరు చేస్తున్న హితవు. ఎవరైతే ఇక్కడ హాజరవ్వలేదో, వారికి ఈ విషయం చేర వేయండి. మీరు నా తదనంతరం ఒకరినొకరు హతమార్చి కొని కాఫీర్లు అవ్వకండి. -సహీహ్ బుఖారి: 1739**

## కింకర్తవ్యం

ప్రస్తుతం ముస్లిం సమాజం సంకుచిత మనస్తత్వంలో కూరుకుపోయింది. దీనికి పతనావస్థకు చేరుకున్న మనస్తత్వమే అసలు కారణం. విచిత్ర మనస్తత్వం కారణంగానే వారు ఇతరులను తమ శత్రువులుగా భావిస్తున్నారు. కొందరిలో ఈ భావన కేవలం శత్రువులు అన్న ఆలోచనతోనే ఉన్నారు. మరికొందరైతే ఏకంగా హింస దౌర్జన్యాలకు హత్యలకు పాల్పడుతున్నారు. నిస్సందేహంగా ఈ భయంకర పరిస్థితులు హదీసుల లో భవిష్యవాణిగా చెప్పబడ్డ విషయాలకు ప్రతీకలు.

సానుకూల ఆలోచన (positive thinking) విధానాన్ని పెంపొందించుకోవడం నేడు ముస్లిం సమాజం కు తప్పనిసరి విధి. ఇతర జాతుల ను తమ శత్రువుగా భావించే ఆలోచన అందరూ పూర్తిగా విడనాడాలి. ముస్లింల స్థాయి ఒక సామాజిక వర్గం కాదు. వారిది ఒక సైద్ధాంతిక సమూహంగా ఉండాల్సిన స్థాయి అని వారికి బహిర్గతం చేయాలి. వారి కార్యాచరణ (mission) ఒక్కటే. 'శాంతియుతంగా' దేవుని వైపు ఆహ్వానించడం. ఈ కార్యాన్ని వారు మరో ఆలోచనకు తావివ్వకుండా పూర్తి శ్రేయోభిలాషి తో నిర్వర్తించాలి. ఒకవేళ ఇతరులు వారి ఆలోచనా ధోరణి ని బట్టి హింసా దౌర్జన్యాలకు పాల్పడినప్పటికిని వాటిని పట్టించుకోకూడదు. "ఏకపక్ష శ్రేయోభిలాష"తో ప్రవర్తించాలి. తమ వద్ద ఖురాన్ మరియు సున్నత్ రూపంలో భద్రంగా ఉన్న దైవ సందేశాన్ని వారికి చేరవేయాలి. ప్రళయ దినం నాడు దేవుని పట్టు నుండి వారిని విడిపించుకోవడానికి ఇది తప్ప మరో గత్యంతరం లేదు.

ఇస్లాం పేరుతో ముస్లిం సమాజం హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడ్డబడి నేటికి ఒక శతాబ్ద కాలం గడిచింది. ఈ కార్యక్రమాలన్నీ అన్ని విధాలుగా విఫలమయ్యాయి. అవన్నీ ముస్లింల పట్ల కౌంటర్ ప్రొడక్టివ్ గా పరిణమించాయి. హింసాత్మక కార్యకలాపాల దుష్ఫలితాల వల్ల తేలిందేమిటంటే, ఇవన్నీ అల్లాహ్కు అయిష్టమైన చర్యలు కాబట్టి అల్లాహ్ సహాయం లభించలేదు. ఒకవేళ వారికి ఇలా సహాయం లభించి ఉన్నట్లయితే వారు నిశ్చయంగా విజేతలయ్యేవారు. కాబట్టి ఈ పరిస్థితుల దఅష్ట్యా ముస్లిం సమాజం తమ చర్యల పట్ల పునరాలోచన, పునర్విమర్శ చేసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. వారు ఈ హింసాత్మక చర్యలను ఉన్నఫలంగా ఆపేయాలి. శాంతియుతంగా దైవ సందేశాన్ని అందించే కార్యంలో నిమగ్నమవ్వాలి. ముస్లిం సమాజం అల్లాహ్ కారుణ్యం నోచుకోవడానికి ఇదొక్కటే మార్గం.

**సమాప్తం**

# MAULANA WAHIDUDDIN KHAN
## English Books Free Download

**CPS INTERNATIONAL**

Presenting Islam Relevant to the Modern Age

WEBSITE: **WWW.CPSGLOBAL.ORG**

CONTACT US AT: **INFO@GLOBAL.ORG**

## DISCOVER GOD

By Contemplating on His Creation

NAME OF BOOK

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTED OF GOD
4. MAN AND GOD
5.REMEMBRANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

## RELIGION AND SCIENCE

Rational Interpretation of Religion

NAME OF BOOK

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICEOF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5.THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

## SEARCH FOR TRUTH

Creation Plan of God

NAME OF BOOK

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

## ISLAMIC SPIRITUALITY

Developing a Paradisiacal Personality

NAME OF BOOK

1. TAZKIYAH:PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

## WISDOM OF LIFE

Living in Hope and Positivity

NAME OF BOOK

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS
3. THE MORAL VISION

## THE QURAN

God's Preserved Guidebook for Man

NAME OF BOOK

1. THE QURAN TRANSLATION ( IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

NAME OF BOOK

1. 100 PRINCIPLES FORPURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMAD:THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMADPOCKET GUIDE

## REDISCOVER ISLAM

**Differentiate between Islam and Muslims**

NAME OF BOOK

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN:A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

NAME OF BOOK

1.THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOROF THE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

NAME OF BOOK

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICALNTERPRETATION
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
5. TABLIGH MOVEMENT
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN BETWEEN ISLAM AND
3. THE SECRET OF ASUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING

I IN ISLAM

2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. GLOBAL WARMING OR DIVINE
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ:THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution
23. The Spirit of Salat
24. Zakat: The Prescribed Charity

షహాదత్ అనగా సాక్ష్యమివ్వడం ఒక మ హోన్నత కార్యం. సాక్ష్యం ఇచ్చేవారి కోసం దేవుని వద్ద ఉన్నతమైన స్థానాలు ఉన్నాయి. వారికి స్వర్గంలో శ్రేష్ఠమైన ప్రదేశంలో స్థానం దొరుకుతుంది. షహాదత్ లేదా సాక్ష్యం ఇవ్వటం అంటే దావత్ (ఏకేశ్వరుని వైపు ఆహ్వానించటం) తప్ప మరేమీ కాదు. అంటే, అల్లాహ్ సందేశాన్ని అల్లాహ్ దాసులకు శాంతి సామరస్యం (Possitive Manners)తో చేరవేయడం. మానవ జీవిత సత్యాన్ని (Reality of Life) మనిషికి అర్థమయ్యే రీతిలో అతనికి అర్ధమయ్యే భాషలో వివరించటం. దీనిపై ఆసక్తి ఉన్న వ్యక్తిని సృష్టి నిర్మాణం వైపు దృష్టి మరల్చేలా చేయడం, నీరాసక్తితో ఉన్న వ్యక్తికి అల్లాహ్ యొక్క తర్కాన్ని వివరించటం. ఈ వివరణ కూడా ఎంతలా ఉండాలంటే, ప్రళయ దినం నాడు 'మమ్మల్ని సృష్టించడం వెనుక ఆ సృష్టికర్త ఉద్దేశ్యం ఏమిటో మాకు తెలియనే లేదు' అని అతను వాదించే అవకాశమే మిగలకుండా పూర్తి తర్కంతో అతనికి అర్థమయ్యేలా చెప్పడం. ఇదే షహాదత్ లేదా దావత్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ సాక్ష్యం ఇచ్చే కార్యక్రమాన్ని ఖుర్ఆన్‌లోని 5:67 ప్రకారం తబ్లీగ్ (ప్రచారం) అని, 4:165లో ఇంజారో తబ్షీర్ (హెచ్చరిక మరియు శుభవార్త) అని వివిధ రకాల పదాలతో ప్రస్తావించడం జరిగింది.